జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

## నిజామాబాద్

గురువారం 10 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03



కలెక్టరేట్ లో ఘనంగా

# బతుకమ్మ సంబరాలు

### - గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, అక్టోబర్ 09 : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు.



రుణాల పంపిణీలో

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

### - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామబాద్, అక్టోబర్ 09 : ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రూ 2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ. 1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గడువు పూర్తయ్యేలోపు రైతులకు విరివిగా ఆర్థిక చేయూతను అందించి పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు.

పేదవాడికి వజ్రాయుధం

# సమాచార హక్కు చట్టం



ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో:

సమాచార హక్కు చట్టం పేదవాడికి వజ్రా యుధమని రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఎంఎస్ సలీం అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం 2005 వార్షికోత్సవం జరిపి మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

2లో



హోరా హోరీగా కొనసాగిన బోధన్

# గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

డీఎస్సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం చేశారంటూ

# కలెక్టరేట్ ముందు నిరసన..

వివరాలు 2లో..



అమ్మవారి సేవలో..

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ నగరంలో పలు డివిజన్లో దేవి మండపం నిర్వాహకులు నిర్వహించిన అన్నదానం, పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు...



వివరాలు 2లో..

## పిఆర్టియుఎస్ అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన ఉపాధ్యాయునికి సన్మానించినా మాజీ సర్పంచ్.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన గుడుమల గోవర్ధన్ అనే ఉపాధ్యాయుడు ఇటీవల నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో %లా=ఖ% రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆయనను మాజీ సర్పంచ్ ఏకార్ పాషా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇంకా పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హైమద్, బూమేష్, మధు, శంకర్, సంతోష్, ఇమ్రాన్, సురేష్, నరేష్, అర్జున్, చింటూ తదితరులు పాల్గొన్నారు..

## పేదవాడికి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం






**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** సమాచార హక్కు చట్టం పేదవాడికి వజ్రాయుధమని రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఎంఎస్ సలీం అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం 2005 వార్షికోత్సవం జరిపి మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా కాంతపు గంగాధర్ ఉపాధ్యక్షులుగా ముత్తన్నపల్లి నాగరాజు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా జై స్వప్న నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఖాన్ జైన్ సెక్రటరీగా ఈ చంద్రశేఖర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా చింత రాజేందర్ మంగోలి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని అన్నారు. గతంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా పని చేసినటువంటి ఆదే ప్రవీణ్ ను రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయి కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం సమాచార హక్కు చట్టం 2005 పైన అనేక కార్యక్రమాల నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేసినటువంటి ప్రతినిధులకు జిల్లా స్థాయిలో ప్రశంసా పత్రాలను మెడల్స్ ను మొమెంటులను అందించి సత్కరించడం జరిగిందన్నారు.

## పిఆర్టియుఎస్ అసోసియేట్ అధ్యక్షులుగా సాటాపూర్ వాసి.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటా పూర్ గ్రామానికి చెందిన గుడుమల గోవర్ధన్ ను 35వ సర్వ సభ్య సమావేశంలో పి ఆర్టియుఎస్ అసోసియేట్ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



# రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి






**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామబాద్, అక్టోబర్ 09 : ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రూ 2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ. 1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గడువు పూర్తయ్యేలోపు రైతులకు విరివిగా ఆర్థిక చేయూతను అందించి పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. రబీలో రూ. 1762.74 కోట్ల రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ లో రూ. 2437 కోట్ల రుణాలకు గాను రూ. 1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 లక్ష్యాన్ని సాధించారని, రబీ సీజన్లో రూ. 1625.20 కోట్లకు గాను రూ. 1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, శత శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఏజీఎం పృథ్వీ, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.


# కలెక్టరేట్ లో ఘనంగా... బతుకమ్మ సంబరాలు

### - గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, అక్టోబర్ 09 : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో



భాగస్వాములయ్యారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, టీజీఓల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హెూరాహెూరీగా కొనసాగిన బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 09 : –** బోధన్ పట్టణ మహాలక్ష్మి ట్రస్ట్ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నికలు బుధవారం హెూరాహెూరీగా ముగిశాయి. పట్టణంలోని మహాలక్ష్మి మందిరం హాలులో ఎన్నికల అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించారు. బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గంగాధర్ రావు పట్వారి,రుద్ర సత్యనారాయణ పై 6 ఓట్ల తేడాతో విజయం సాధించారు. గంగాధర్ రావు పట్వారికి 36 ఓట్లు రాగా రుద్ర సత్యనారాయణకు 29 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు దాఖలు అయినప్పటికీ ఒకరు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో జిల్లా కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారి, మాజీ కౌన్సిలర్ రుద్ర సత్యనారాయణ బరిలో నిలిచారు. 66 మంది సభ్యులు గల గ్రామాభివృద్ధి కమిటీలో ఏడు పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సభ్యులతో చర్చలు జరిపి బుజ్జగింపులు కొనసాగించారు. రెండు గ్రూపులుగా ఏర్పడిన సభ్యులకు క్యాంపులకు తరలించి వారికి తాయిలాలు ప్రకటించడంతో ఎన్నికల పోటి హెూరా, హెూరీగా కొనసాగింది. బోధన్ గ్రామాభివృద్ధికి ఎన్నడూ లేనివిధంగా పోటీ అనివార్యమైంది. గత గ్రామాభివృద్ధి కమిటీ వార్షిక ఆదాయ వ్యయాలపై కొనసాగిన సమావేశాలు చివరికి ఎన్నికలకు దారి తీశాయి. దాదాపు అరవై లక్షల రూపాయలు లెక్క తేలక పోవడంతో గత కమిటీ సభ్యులు పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఆదాయ,వ్యయాలపై నివేదిక ఇచ్చినట్లు ప్రకటించడంతో సభ్యులు ఎన్నికలకు సిద్ధమయ్యారు. గెలుపొందిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు ప్రకటించారు. బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గంగాధర్ రావు పట్వారీ, ఉపాధ్యక్షులుగా సూర లింగం, ఉద్మీర్ సాయిలు, ప్రధాన కార్యదర్శిగా బీర్కూర్ శంకర్ (బుజ్జీ),కార్యదర్శులుగా దండు సంగ్రాం, ఈరపురం చిన్న పోశెట్టి, కోశాధికారిగా గమర పేట శ్రీను లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీతో గురువారం మహాలక్ష్మి మందిరంలో ప్రమాణ స్వీకారం చేయిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఓబీసి సెల్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆచార్యునికి సన్మానం



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన గుడుమల గోవర్దన్ అనే ఆచార్యుడు ఇటీవల పిఆర్టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఓబీసీ సెల్ అధ్యక్షులు నితిన్ ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబ్బగొని గంగాధర్ గౌడ్, కుర్మా సాయిలు, ప్రేమ్, కుమార్, గంగారాం, సాయిలు, అనీల్, రాజు, రాకేష్ లక్ష్మణ్, గంగాధర్, పోశెట్టి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి, అక్టోబర్ 09 : –** బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ మండలం సంఘం గ్రామంలో ఆరుగురి లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలిగేట్ గంగా శంకర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విటల్,కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి,ఏటిగా సాయిలు,ఆరిఫ్ పటేల్,కౌసర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో** నిజామాబాద్ నగరంలో పలు డివిజన్లో దేవి మండపం నిర్వాహకులు నిర్వహించిన అన్నదానం, పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు... తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్థానం ఉందన్నారు చెడు పై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరా పండుగకు ముందు అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తి శ్రద్దలతో ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు... అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం వివిధ డివిజన్లో ఏర్పాటు చేసిన అన్నదానాలలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే వడ్డించారు. ఈ కార్యక్రమంలో అమ్మ వారి మండపం నిర్వాహకులు, భక్తులు, బీజేపీ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం చేశారంటూ కలెక్టరేట్ ముందు నిరసన..

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండానే డీఎస్సీ ఫలితాలు ప్రకటించడంతో మాదిగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం నల్లజెండాలో నిరసన తెలిపారు. అంతకు ముందు గౌతంనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా కలెక్టరేట్ కు తరలివచ్చారు. ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నామని, సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. ఈ తీర్పుతో ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించిందన్నారు. సుప్రీం తీర్పు వచ్చిన అర గంటలోనే అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని, దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రం తెలంగాణనే అవుతుందని ప్రకటించారని గుర్తు చేశారు. రెండు నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను మర్చిపోయిన



సీఎం రేవంత్ రెడ్డి డీఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరారు. నిరసనలో జిల్లా నాయకులు మైలరాం బాలు, యమున, సత్తెక్క, సావిత్రి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మాండలధ్యక్షుడు మోబిన్ ఖాన్.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 9(ప్రజాజ్యోతి):** బుదవా రం రోజున రెంజల్ మండల కేంద్రానికి సంబంధించిన 11 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆడబిడ్డల సంతోషాన్ని కోరుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని మరియు ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది సమయంలోనే ఇలాంటి గొప్ప పనులు చెయ్యడం మాకు చాలా గర్వంగా ఉందన్నారు. రెంజల్ మండల ప్రజల తరపున బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంఆర్వో శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జావేద్, సాయి రెడ్డి, సాయి బాబా గౌడ్, బాబు, పోశెట్టి, రాజు, కార్తీక్, కిరణ్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో విడుత సేఫ్టీ మోకుల పంపిణి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:**



బుధవారం స్థానిక కలెక్టరేట్ బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జిల్లా బీసి వెల్ఫేర్ ఈడీ రమేష్ చేతులమీదుగా లబ్దిదారులైన గీతాకార్మికులకు సెఫ్టీ మోకులను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లు గీతకార్మిక సంఘం నాయకులు పెద్ది వెంకట రాంలు, కోయాడ నర్సింలు గౌడ్ లు మాట్లాడుతూ గీత వృత్తి రక్షణ కోసం రక్షణ కావచంగా కార్మికులకు ఉపయోగపడుతుందని, వీటిని వాడుకొని రక్షణ పొందాలని కల్లు గీత కార్మిక సంఘం చోరువ తో సాధించుకున్నామని అన్నారు. బీసి డిపార్ట్మెంట్, ఎక్సైజ్ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు శ్రీరామ్ గౌడ్, సిడుగు శేఖర్ గౌడ్, కోయాడ నర్సింలు గౌడ్, అధికారులు నర్సయ్య, శ్రీనివాస్, జయలలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.